పీవీ ఎన్‌క్లేవ్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: పీవీ ఎన్‌క్లేవ్ స్నేహ సీనియర్ సిటిజన్ కార్యాలయ ఆవరణలో రూ. 15 లక్షల కార్పొరేటర్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ కాలనీవాసులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం జిమ్ చేసి అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పీవీ ఎన్‌క్లేవ్ అసోసియేషన్ ప్రతినిధులు ఓపెన్ జిమ్ కావాలని కోరడంతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఏర్పాటు చేశామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పీవీఎన్‌క్లేవ్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ ఆశా, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ నాయకులు మల్లేశ్‌యాదవ్ అసోసియేషన్ సలహాదారులు వేణుగోపాల్, ఎం. నారాయణరావు, టీ. నారాయణరావు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు జగదీశ్, వైస్ ప్రెసిడెంట్ రమేశ్‌యాదవ్, కార్యదర్శి కేవీ కృష్ణ, ప్రసాద్, నైసిల్, కృష్ణవేణి, మినీ పాండే, శైలిత, అమనితో పాటు కాలనీ మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మస్తాన్ రెడ్డి తదితరులు

మోతీనగర్: సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వీటీం వ్యవస్థాపక అధ్యక్షుడు దేవరింటి మస్తాన్ రెడ్డి పారిశుధ్య కార్మికులకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజ. కరోనా విపత్తు సమయంలోనే కాకుండా నిత్యం తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ఎంత చేసినా తక్కువేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిమెంట్ రవి ముదిరాజ్, సుధాకర్, కనకయ్య ముదిరాజ్, పోతుగంటి ఆదినారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సతీశ్ రెడ్డి, రామారావు, జయరాం, బొంత రవి, భాను ప్రకాశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బందికి ..



సిబ్బందికి దుస్తులు అందజేస్తున్న డాక్టర్లు కమలాకర్, లక్ష్మీ కమలాకర్, యోబు

ఆల్విన్‌కాలనీ: సంక్రాంతి పండుగ సందర్భంగా రామ్‌దేవ్‌రావ్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ తన తల్లిదండ్రులైన దివంగత కే కృష్ణారావు, కమల దంపతుల జ్ఞాపకార్థం ఆసుపత్రిలోని 350 మంది ఓపీడీ సిబ్బంది, ఆయాలు, సెక్యూరిటీ, ఆసుపత్రి సిబ్బందికి ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రి ఉన్నతికి కృషి చేస్తున్న సిబ్బంది మా కుటుంబ సభ్యులతో సమానమన్నారు. లక్ష్మీ కమలాకర్ మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అదేవిధంగా హాస్పిటల్ యాజమాన్యం విక్రమ్ దేవ్, మీరారావు, అపర్ణరావు, ప్రశాంత్ రెడ్డి, సిబ్బందికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



బీపీ చెక్ చేయించుకుంటున్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ కాలనీలోని బందారు ఆసుపత్రి యాజమాన్యం సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం, రంగారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆసుపత్రి నిర్వాహకుడు సుశృత్ కుమార్ మాట్లాడుతూ.. 60 మంది జర్నలిస్టులకు ఈకో, టుడీఈకో, ఈసీజీ, బీపీ, షుగర్‌తో పాటు గుండె సంబంధిత అన్ని పరీక్షలు చేశామన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, విలేకర్లు తొట్ల పరమేశ్, మామిడాల రవీందర్ రెడ్డి, దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, రాహుల్, నాగరాజు యాదవ్, మాణిక్యరెడ్డి, శేషారెడ్డి, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరీం, లక్ష్మణ్, హరి, భాస్కర్, చంద్ర, బంటు, ప్రవీణ్, అంజిబాబు, నగేశ్, కిశోర్, నరసింహ, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

పీజేఆర్‌కు ఘన నివాళి



భాగ్యనగర్‌కాలనీలో పీజేఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గొట్టిముక్కల వెంగళరావు, శేరి సతీశ్ రెడ్డి

కూకట్‌పల్లి నియోజకవర్గ జంట సర్కిళ్ల పరిధిలో దివంగత మాజీ కార్మిక శాఖ మంత్రి పి. జనార్దన్ రెడ్డి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల నేతగా కార్మిక పక్షపాతిగా, స్వపక్షం అయినా, ప్రతిపక్షమైన ప్రభుత్వాలతో పోరాటం చేసిన గొప్ప నేతగా పీజేఆర్ చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. –కూకట్‌పల్లి, జోన్ బృందం



వివేకానందనగర్ డివిజన్ పీజేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ..



పాండురంగనగర్ పార్కు వద్ద విక్రమ్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జి. మాణిక్ రెడ్డి తదితరులు



మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులో పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కర్క నాగరాజు, కర్క పెంటయ్య



వివేకానందనగర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ



వివేకానందనగర్ చౌరస్తాలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

కూకట్‌పల్లి నియోజకవర్గవ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు హాజరై స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఏ రోజైతే యువత పూర్తి క్రియాశీలకంగా దేశ అభివృద్ధికి పాటుపడుతుందో ఆ రోజే మనం స్వామి వివేకానందకు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని పేర్కొన్నారు. –కూకట్‌పల్లి, జోన్ బృందం



శ్రీ వివేకానందనగర్‌లో మేడ్చల్ జిల్లా బీజేపీ సెక్రటరీ శ్రీనివాస యాదవ్



శ్రీ వివేకానందనగర్‌లో సీహెచ్ వెంకట్రామ్ రెడ్డి తదితరులు



వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సతీశ్ రావు తదితరులు



వివేకానందనగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వరరావు



బాలాజీనగర్ డివిజన్ వివేక్‌నగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ బాబురావు



మూసాపేట మారుతీనగర్‌లో మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ తదితరులు

ఊరికి వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలి



అల్లాపూర్ సీఐ సామల వెంకటరెడ్డి

మోతీనగర్: సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలని అల్లాపూర్ సీఐ సామల వెంకటరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఊరికి వెళ్లేముందు పక్కింటివారికి ఇంటి పరిసరాలు గమనించాలని చెప్పాలన్నారు. విలువైన వస్తువులు స్కూటర్ డిక్కీ, కారులో పెట్టవద్దన్నారు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలని, బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో పెట్టకుండా వెంట తీసుకెళ్లాలని సూచించారు. ఇంటికి తాళం కనిపించకుండా డోర్‌కర్టెన్ వేయాలని, అలాగే ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలన్నారు. బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్‌ను పోలీస్‌స్టేషన్ అధికారులకు ఇస్తే వారి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరు వెళ్లిన వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

హెచ్‌సీయూ డిపో నుంచి ప్రత్యేక బస్సులు

రాయదుర్గం: సంక్రాంతి పండుగకి హెచ్‌సీయూ ఆర్టీసీ డిపో ద్వారా ప్రత్యేక బస్సులు వేశామని డిపో మేనేజర్ మురళీధర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఆదివారం ఒక్కరోజు 39 ప్రత్యేక సంక్రాంతి బస్సులను నడపినట్లు తెలిపారు. 25 ప్రత్యేక బస్సులను గచ్చిబౌలి కూడలి నుంచి జడ్చర్ల వరకు నడిపినట్లు చెప్పారు. అంతేకాకుండా లింగంపల్లి కూడలి నుంచి 14 బస్సులను నారాయణఖేడ్, పిట్లమ్ వరకు బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే మేలని తెలిపారు. గచ్చిబౌలి, లింగంపల్లిలోని కూడళ్లలో ప్రత్యేక బస్సుల రాకపోకలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట హెచ్‌సీయూ డిపో సూపర్‌వైజర్లు ,అధికారులు పాల్గొన్నారు.

తల్లీకూతుళ్ల అదృశ్యం



కుత్బుల్లాపూర్ : తల్లీకూతురు అదృశ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సునీల్ కుమార్ గోస్వామి, పుష్ప కుమారి (27) తమ కూతురు లక్ష్మితతో కలిసి ఉద్యోగం కోసం ఇటీవలే కొంపల్లిలోని దేవరయాంజాల్‌కు వచ్చారు. కాగా శనివారం పుష్పకుమారి కూతురిని తీసుకుని ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లింది. దీంతో కుటుంబ సభ్యులు తెలిసినవారు, బంధువుల ఇండ్లల్లో ఆరా తీసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న బండి రమేశ్ తదితరులు

మూసాపేట: మూసాపేట, ప్రగతినగర్‌లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్య, సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్ వేడుకలకు హాజరై కేక్ కట్ చేసి, పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మన్ ఎం. రిషికేశ్ రెడ్డి, గూడెపు నాగరాజు, సతీశ్ రెడ్డి, రఘు, కర్క పెంటయ్య, తూము వేణు, తూము మనోజ్, కృష్ణ రాజ్‌పుత్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని నమ్మించి..

ఐదు తులాల బంగారు గొలుసు అపహరణ

జీడిమెట్ల: వృద్ధురాలికి మాయమాటలు చెప్పి ఆమె వద్ద ఉన్న 5 తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన ఘటన దుండిగల్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భౌరంపేటకు చెందిన చింతకింది శంకరమ్మ (65) జ్వరంగా ఉందని గ్రామంలోని బొౌద్రాయి సమీపంలోని ఓ ఆస్పత్రికి వెళ్లింది. అక్కడ గుర్తుతెలియని వ్యక్తి శంకరమ్మతో మాటలు కలిపాడు. ఇంటి వద్ద దింపుతానని శంకరమ్మను బైక్‌పు ఎక్కించుకుని మల్లంపేట వైపునకు తీసుకెళ్తుండగా శంకరమ్మ ప్రశ్నించగా చిన్నపని ఉందని ఇప్పుడే దింపుతానని చెప్పాడు. అప్పటికే మరో వ్యక్తికి సమాచారం అందించి ఇద్దరు ప్లాన్ వేసుకున్నారు.

దొంగలు ఉన్నారు.. గొలుసు దాచుకో అని చెప్పి..

సదరు వ్యక్తి వృద్ధురాలితో ఇక్కడ దొంగలు ఉంటారని మెడలోని చైన్ దాచుకొమ్మని చెప్పగా శంకరమ్మ గొలుసు తీసి దాచుకునే క్రమంలో వెనుక నుంచి వచ్చిన వ్యక్తి ఆ గొలుసును లాక్కొని పారిపోయాడు. మరో వ్యక్తి గొలుసు లాక్కెళ్లిన వ్యక్తిని పట్టుకు వస్తానని చెప్పి అతను కూడా పారిపోయాడు. దీంతో శంకరమ్మ లబోదిబోమంటూ రోడ్డుపైకి వచ్చి జరిగిన విషయాన్ని స్థానికులకు తెలిపి దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు శ్రీ గోదారంగనాయక స్వామి కల్యాణం

మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు సమీపంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ఈ నెల 13న గోదా రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

14న ఎస్‌పీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

మూసాపేట: ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌పీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల14న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి పి. రఘుపతి రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా సీహెచ్. బాబ్జి, జి. కార్తీక్ పోటీలో ఉన్నారని పేర్కొన్నారు. కాలనీలో 215 ఓట్లు ఉన్నాయని, 14న ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ ఉంటుందని సాయంత్రం 4 గంటల తర్వాత ఫలితాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

ప్రజలకు ఎమ్మెల్యేల పండుగల శుభాకాంక్షలు





ఎమ్మెల్యేలు కృష్ణారావు, గాంధీ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

బాలానగర్: సంక్రాంతి పండుగ సందర్భంగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు పాల్గొని అందమైన రంగవల్లులు వేశారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు.

గంగపుత్ర సంఘం కేలండర్ ఆవిష్కరణ



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహా

మోతీనగర్: తెలంగాణ గంగపుత్ర సంఘం కేలండర్‌ను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సంఘం ప్రతినిధులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు దిటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి శీలం రాజ్‌కుమార్ గంగపుత్ర మహిళా అధ్యక్షురాలు కేపీ స్వరూప, ఉపాధ్యక్షుడు మోహన్ కృష్ణ, కార్యదర్శులు కడప దేవేందర్, పాక దేవేందర్, రాజేశ్ ఖన్నా, కోశాధికారి పాక మధుసూదన్, కొండస్వామి, దయానంద్, గంగాధర్ పాల్గొన్నారు.

కూచిపూడి..కనువిందు
నృత్య ప్రదర్శనలు



శిల్పారామంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబురాలలో భాగంగా ఆదివారం ఆంఫీ థియేటర్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కందుల కూచిపూడి నాట్యాలయం గురువు రవి కూచిపూడి శిష్యబృందం మూషికవాహన, వినాయకకౌతం, జతిస్వరం, అన్నమాచార్య కీర్తన, రామదాసు కీర్తన, వినరో భాగ్యము, గరుడ గమన తదితర అంశాలను ప్రదర్శించారు. కళాకారులు అశ్విక, ప్రియాంక సిరి, ఐశ్వర్య, చైత్ర, సురభి, ఆద్య, కీర్తి, ఇసాన్వి, శ్రావ్య, అరుణ, నిధి, శాన్వి, రిగిష్మ, చారిత్రక, సహస్ర తదితరులు పాల్గొన్నారు. – మాదాపూర్

